# భారతీయ ప్రజాస్వామ్యం

1. డెమోక్రసీ అనే పదం _____ పదం నుంచి వచ్చింది.
2. ప్రజాస్వామ్యంలో అత్యున్నత అధికారం _____ .
3. ఆధునిక ప్రజాస్వామ్య దేశాల్లో ప్రభుత్వ రూపం _____.
4. 'ప్రజల చేత, ప్రజల యొక్క, ప్రజల కొరకు పనిచేసే ప్రభుత్వమే ప్రజాస్వామ్య ప్రభుత్వం' అని పేర్కొన్న మహనీయుడు_____.
5. ఎలక్టొరేట్ అంటే _____.
6. వయోజన ఓటు హక్కు అంటే _____.
7. ఓటర్ల జాబితా అంటే ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హులైన_____ పట్టిక.
8. ప్రజా ప్రతినిధులు ఏదైనా అధికార పదవికి ఒక వ్యక్తిని ఎంపిక చేస్తే ఆ ఎన్నికను ___ ఎన్నిక అంటారు.
9. లోక్‌సభకు పోటీ చేయడానికి అభ్యర్థులకు ఉండా ల్సిన కనీస వయసు _____ .
10. ఒక నియోజకవర్గంలో ఎన్నికలను నిర్వహించే అధికారి _____ .
11. పోలింగ్ కేంద్రాన్ని _____అధికారి నిర్వహిస్తాడు.
12. మన దేశంలో మొదటి సాధారణ ఎన్నికలను నిర్వహించిన సంవత్సరం _____.
13. అనుచిత ప్రవర్తనల ద్వారా ఓట్లను సంపాదించడాన్ని _____ నేరంగా పరిగణిస్తారు.
14. రాజ్యసభ సభ్యులు _____ పద్ధతిలో ఎన్నికవుతారు.
15. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ_____ రాష్ట్రానికి చెందిన ప్రాంతీయ పార్టీ
16. రాజకీయ పక్షాలకు_____ గుర్తులను కేటాయి స్తుంది .
17. ప్రస్తుత భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ _____.
18. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశం _____.
19. లోక్‌సభ సభ్యుని పదవీకాలం _____ .
20. మన దేశంలో _____లో మొదటి సారి స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించారు.
21. భారతదేశంలో _____ ప్రభుత్వ విధానం అమల్లో ఉంది.
22. కేంద్రంలో ఎగువ సభను _____ అని పిలుస్తారు.
23. ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు _____ పరిమితులు విధిస్తుంది.
24. మన రాజ్యాంగంలో _____ అధికరణం వయోజన ఓటు హక్కు గురించి వివరిస్తుంది.
25. విధాన సభ సభ్యులు _____ ఎన్నిక పద్ధతిలో ఎన్నికవుతారు.
26. గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లను _____ సంస్థలు అంటారు.
27. మన దేశంలో ఎన్నికలు నిర్వహించే బాధ్యత _____ కి ఉంది.

28. వాస్తవికతను సవాలు చేయడానికి అభ్యర్థుల తరపున నియమితులైన _____ హక్కు ఉంటుంది.
29. ఎన్నికలకు ముందే అన్ని రాజకీయ పక్షాలు తమ _____ లను ప్రజలముందు ఉంచుతాయి.
30. సమాజంలోని ప్రజలు సంఘటితమై సమాన హక్కులతో ఉమ్మడి నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ కలిగి ఉంటే దాన్ని _____ సమాజం అంటారు.
31. ఓటు హక్కు అంటే _____ ను ఎంపిక చేసుకునే హక్కు.
32. 15వ లోక్‌సభకు సాధారణ ఎన్నికలు జరిగిన సంవత్సరం_____.

## జవాబులు

1. గ్రీక్ భాష; 2. ప్రజలదే; 3. ప్రాతినిధ్య ప్రభుత్వం; 4. అబ్రహాం లింకన్; 5. ఓటర్ల సముదాయం; 6. ఓటు హక్కు; 7. ఓటర్ల  8. పరోక్ష; 9. 25 ఏళ్లు; 10. రిటర్నింగ్ అధికారి; 11. ప్రిసైడింగ్; 12. 1952; 13. ఎన్నికల; 14. పరోక్ష ; 15. జమ్మూ-కాశ్మీర్; 16. ఎన్నికల సంఘం; 17. షాబుద్దీన్ యాకుబ్ ఖురేషీ; 18. భారతదేశం; 19. ఐదేళ్లు; 20.1884; 21. పార్లమెం టరీ; 22. రాజ్యసభ; 23. రాజ్యాంగం; 24. 326; 25. ప్రత్యక్ష; 26. స్థానిక 27. ఎన్నికల సంఘానికి; 28. పోలింగ్ ఏజెంట్లకు; 29. ఎన్నికల మేనిఫెస్టో; 30. ప్రజాస్వామ్య; 31. ప్రతినిధుల; 32. 2009.

SAKSHI